విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా వెలువడుతున్న మెదక్‌టుడే దినపత్రికలో విలేకరులుగా పనిచేయుటకు బ్యూరో, మండలలా , జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో ఉత్సహావంతులైన యువతి,యువకులు కావలెను. కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

RNI NO,TELTEL/2023/88524 మెదక్ టుడే తెలుగు దినపత్రిక MEDAK TODAY

Call us now! 9494117870

RNI NO : TELTEL/2023/88524

# మెదక్ టుడే

MEDAK TODAY తెలుగు దిన పత్రిక...

గురువారం, ఏప్రిల్ 03 2025 | మెదక్ | పేజీలు :4 | వెల రూ.:2 | ఎడిటర్: సిహెచ్. శివకుమార్ | సంపుటి 02 | సంచిక 173

## మాపై ఆధిపత్యం వద్దు..

## గల్లీలోకి రావాల్సిందే..

### ప్రధానిపై రేవంత్ కామెంట్స్



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 2:** బీసీ బిల్లు ఆలోచనకు స్ఫూర్తి రాహుల్ గాంధీ అని ముఖ్యమంత్రి రేవం త్ రెడ్డి అన్నారు. బుధవారం నాడు ఢిల్లీ లోని జంతర్ మంతర్ బీసీ పోరు గర్జనలో సీఎం పాల్గొని ప్రసంగించారు. భారత్ జోడో యాత్రలో రాహుల్ గాంధీని బీసీల లెక్కలు అడిగారని తెలిపారు. ఎక్కడ అధికారంలోకి వచ్చినా కుల గణన చేస్తామని పాదయాత్రలో రాహుల్ గాంధీ స్పష్టంగా చెప్పారన్నారు. పార్టీ విధానపరమైన నిరయం తీసుకుందని తెలిపారు. రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని నిలబెట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట తెలంగాణలో నిలబెట్టానని తెలిపారు. తండ్రి కొడుకు ఉదో ్యగం ఊడకొట్టండి మీకు ఉద్యోగాలు వస్తాయని ఎన్నికల సమయంలో పాదయాత్రలో చెప్పాన న్నారు. అన్న ప్రకారమే ఏడాదిలో 59 వేల ఉద్యోగాలు నియమించామని తెలిపారు. బీసీల ది ధర్మబద్ధ కోరిక అది నెరవేర్చాల్సిన బాధ్యత తనపై ఉందన్నారు. బీజేపీ అందుకు సిద్ధంగా లేదని విమర్శించారు. మండల్ కమిషన్‌కు వ్యతిరేక ంగా బీజేపీ యాత్ర చేసిం దన్నారు. ఇందిరా గాంధీ దళిత్ కాదని.. కానీ ఆమె అందరికీ భూములు ఇచ్చారని.. ఇల్లు కట్టి ంచారని అన్నారు. అసైన్డ్ భూములు ఇందిరా గాంధీ ఇచ్చారన్నా రు.రాహుల్ మాట ప్రకారం బీసీలకు 42% రిజర్వేషన్ల తీర్మానం ఆమోది ంచిన తేదీ ఫిబ్రవరి 4 అని.. ఫిబ్రవరి 4ను సోషల్ జస్టిస్ డే గా జరుపుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిరయం తీసుకుందన్నారు. జనగణ నలో కులగణన చేయాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారన్నారు.

## ప్రజలకు రేవంత్ సర్కార్ గుడ్ న్యూస్



**హైదరాబాద్,ఏప్రిల్ 02:** తెలంగాణ ప్రజలకు రేవంత్ రెడ్డి సర్కార్ గుడ్ న్యూస్ చెప్పింది. ఎల్ఆ ర్ఎస్ ఫీజు చెల్లింపు గడువును ఈ మాసాంతానికి అంటే.. ఏప్రిల్ 30వ తేదీ వరకు పెంచుతూ ప్రభు త్వం బుధవారం నిరయం తీసుకుంది. అసలు అయితే ఈ గడువు మార్చి 31వ తేదీతో పూర్తయింది. కానీ ఈ గడువును పెంచుతూ పురపాలక శాఖ ఆదేశాలు జారీ చేసింది. ఇక ఏప్రిల్ 30వ తేదీ వరకు ఎల్ఆర్ఎస్‌కు 25 శాతం రాయితీ ఇవ్వనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది.మరోవైపు ఈ ఎల్ఆర్ఎస్ ప్రక్రియ ద్వారా ఇప్పటికే లే అవుట్లను క్రమబద్ధీకరణ చేసింది. దీని ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి సుమారుగా రూ. 1000 కోట్లకు పైగా ఆదాయం సమకూరినట్లు సమాచారం. అలాగే ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా వివిధ మున్సిపాలిటీల పరిధిలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు 15.27 లక్షలు వచ్చాయి. వాటిలో 15,894 దరఖాస్తులను ప్రభుత్వాధికారులు తిరస్కరించారు.

### తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం తీపికబురు..

## మరో విమానాశ్రయం



**ఆదిలాబాద్ :**తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం తీపికబురు ప్రకటించినది. రాష్ట్రంలో కొత్తగా మరో విమానాశ్రయానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది ఎన్డీయే సర్కారు. ఇప్పటికే మామునూరు విమానాశ్రయానికి కేంద్రం ఆమోదం తెలుపగా.. ఇప్పుడు ఆదిలాబాద్ లో విమానాశ్రయం ఏర్పాటుకు అనుమతి ఇచ్చిందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెల్లడించారు. తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అవిశ్రాంత కృషికి ఇదే నిదర్శనమని మంత్రి వ్యాఖ్యానించారు.ఆదిలాబాద్ జిల్లా ప్రజలతో పాటు తెలంగాణ ప్రజలందరికీ ఇది శు భవార్త అని మంత్రి పేర్కొన్నారు. ఇంతకుముందు మామునూరు విమానాశ్రయానికి అనుమతులు సాధించిన తెలంగాణ ప్రభుత్వం.. ఇప్పుడు ఆదిలాబాద్ విమానాశ్రయానికి కూడా అనుమతులు సాధించడం పట్ల హర్షం గొప్ప విషయం అన్నారు. ఆరు నెలల వ్యవధిలోనే రెండు విమానాశ్రయాలకు అనుమతులు రావడం పట్ల కోమటిరెడ్డి హర్షం వ్యక్తం చేశారు.ఈ విమానాశ్రయాన్ని పౌర విమానాలు, ఎయిర్ ఫోర్స్ విమానాల రాకపోకలకు అనుగుణంగా అభివృద్ధి చేయాలని వాయుసేన సూచించిందన్నారు. అవసరమైన భూమిని ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియాకు అప్పగించాలని అధికారులు లేఖలో సూచించారని స్పష్టం చేశారు.

## కొత్త మంత్రుల లిస్టుపై

## రాహుల్ అభ్యంతరం



**న్యూఢిల్లీ :**తెలంగాణ మంత్రివర్గ విస్తరణ వేళ అనూహ్య పరిణామాలు చోటు చేసుకుం టున్నాయి. ఈ నెల 3వ తేదీన మంత్రివర్గ విస్త రణ ఉంటు ందని అందరూ భావించారు. లిస్టు ఫైనల్ అయినట్లు పార్టీ ముఖ్య నేతల్లో చర్చ జరిగి ంది. నలుగురు పేర్లు ప్రచా రంలోకి వచ్చాయి. అయితే, ఢిల్లీ కేంద్రంగా చివరి నిమిషంలో కొత్త ట్విస్టులు చోటు చేసుకుంటున్నాయి. మంత్రుల లిస్టులో పార్టీ అగ్ర నేత రాహుల్ ట్విస్ట్ ఇచ్చారు. కొందరి పేర్ల పైన అభ్యంతరం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. దీంతో, పార్టీ నేతలు కొత్త జాబితా పైన కసరత్తు చేస్తున్నారు. మరో ఇద్ద రు పేర్లు తెర మీదకు వస్తున్నాయి.కీలక పరి ణామా లుతెలంగాణలో మంత్రివర్గ విస్తరణకు అంతా సిద్ధమైన వేళ కీలక పరిణామాలు చోటు చేసుకొంటు న్నాయి. ఈ నెల 3వ తేదీ న విస్తరణ ఉంటు ందని అందరూ భావిం చారు. గత నెలలో ఢిల్లీలో జరిగని సమావే శంలో ప్రస్తుత కేబినెట్ లో ఆరు స్థానాలు ఖాళీగా ఉండగా.. నలు గురికి తొలుత అవ కాశం ఇవ్వాలని నిర యించారు. సామాజిక – ప్రాంతీయ సమీకరణాల ఆధారంగా వీరి ఎంపిక కసరత్తు నిర్వహించారు.

తాజాగా ఉగాది నాడు గవర్నర్ తో సీఎం రేవంత్ సమావేశ సమయంలో నూ మంత్రివర్గ విస్తరణ గురించి వెల్లడించినట్లు తెలిసింది. అయితే, ఇప్పుడు విస్తరణ వేళ ఢిల్లీ కేంద్రంగా అనూహ్య పరిణామాలు తెర మీదకు వస్తున్నాయి.



## మల్లన్న సన్నిధిలో తెలంగాణ మంత్రి పొంగులేటి

**నంద్యాల :** నంద్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశైలంలోని భ్రమరాంబక మల్లికార్జున స్వామి అమ్మవారిలను తెలంగాణ రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దంపతులు బుధవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్వామి అమ్మవార్ల దర్శనార్థమై ఆలయ రాజగోపురం వద్దకు చేరుకున్న మంత్రి దంపతులకు కార్యనిర్వహణాధికారి యం.శ్రీనివాసరావు అర్చక వేదపండితులు ఆలయ సంప్రదాయంలో భాగంగా స్వాగతం పలికారు. అనంతరం మల్లికార్జునస్వామి వారికి విశేష రుద్రాభిషేకం, శ్రీ భ్రమరాంబదేవికి విశేష కుంకుమార్చనతో పాటు విశేష పూజలు నిర్వహించారు.

## అలిపిరిలో భక్తుల కోసం బేస్‌క్యాంప్

## టీటీడీ ఇక వాట్సాప్ సేవలు..

**అమరావతి:**ముఖ్యమంత్రి చంద్రబాబు టీటీడీకి కీలక ఆదేశాలు ఇచ్చారు. తిరుమలలో భక్తులకు దర్శనం.. వసతి తో పాటుగా సేవల విషయంలో మెరుగైన నిరయాలు ఉండాలని నిర్దేశించారు. ప్రధానంగా వృద్ధులు ..దివ్యాంగుల విషయంలో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసారు. శ్రీవారి ప్రసాదం విషయంలో ఎలాంటి ఫిర్యాదులకు అవకాశం లేకుండా జాగ్రత్తలు తీసుకో వాలని సీఎం నిర్దేశించారు. సాంకేతికతను వినియోగించి.. భక్తులకు సేవలను మరింత పకడ్బందీగా అందించే లా చర్యలు తీసుకోవాలని సూచించిన చంద్రబాబు.. అమరావతిలో శ్రీవారి ఆలయ నిర్మాణం గురించి కీలక నిరయం తీసుకున్నారు.టీటీడీపై సమీక్షతిరుమల తిరుపతి దేవస్థానంపై సీఎం చంద్రబాబు సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. భక్తుల సౌకర్యాలు మెరుగు పరిచేందుకు గత 9 నెలల కాలంలో



తీసుకున్న చర్యలపై టీటీడీ ప్రజెంటేషన్ ఇచ్చింది. పెరుగుతున్న భక్తుల రద్దీ నేపథ్యంలో భవిష్యత్తులో చేపట్టే చర్యలపై సీఎం సమీక్షించారు. టీటీడీ దర్శనాలు, వసతితోపాటు వివిధ సేవలపై భక్తుల నుంచి సేకరించిన అభిప్రాయాలపైనా చర్చించారు. బ్రహ్మోత్సవాలు, రథసప్తమి, వైకుంఠ ఏకాదశి వంటి ప్రత్యేక సమయాలతో పాటు, సాధారణ రోజుల్లో భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలు, వారి అభిప్రాయాలపై సమీక్ష చేపట్టారు. శ్రీవారి లడ్డూ ప్రసాదం, అన్న ప్రసాదంలో తీసుకువచ్చిన మార్పులపై అధికారుల నివేదిక ఇచ్చారు.గ్యాలరీల్లో సౌకర్యాల పెంపు, మరింత మంది భక్తులకు అవకాశం కల్పించేలా మాఢవీధులలో ఏర్పాట్లను అధికారులు వివరించారు. అలిపిరిలో భక్తుల కోసం బేస్ క్యాంప్ నిర్మాణం, శ్రీ పద్మావతీ అమ్మవారి దేవాలయం అభివృద్ధి ప్రణాళిక, అమరావతిలోని శ్రీవారి దేవాలయం అభివృద్ధి పనులు వంటి అంశాలపై సమీక్షలో చర్చించారు. తిరుమల ప్రతిష్ట పెంచడం, తిరుమల క్షేత్రాన్ని భక్తులకు మరింత దగ్గర చేయడం, సులభమైన, సౌకర్యవంతమైన సేవలకు సంబంధించిన వివరాలను సీఎం అడిగి తెలుసుకున్నారు.

### మేం హరితహారం చేస్తే రేవంత్

## హరిత సంహారం చేస్తున్నారు

**మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి**



**హైదరబాద్:**హైదరబాద్ తమ పాలనలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హరితహారం చేస్తే, ఇప్పటి సిఎం రేవంత్ రెడ్డి హరిత సంహారం చేస్తున్నారని మాజీ మంత్రి జగదీ శ్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం తీరుతో ఆ ప్రాంగణంలోని జంతువులు చిత్రహి ంసలకు గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు న్యాయం కోసం పోరా టం చేస్తున్నారని అన్నారు.తెలంగాణ భవన్‌లో ఆయన బుధవారం మీడియాతో మాట్లాడుతూ, బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే అధికారులతో మాట్లాడి పోలీసులను అడ్డుకోవచ్చని స్పష్టం చేశారు. ఈ భూముల వ్యవహారంపై బీజేపీ, కాంగ్రెస్ కలిసి నాటకమాడుతున్నాయని ఆరోపించారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లకు చిత్తశుద్ధి ఉంటే హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలోకి పోలీసులు రాకుండా అడ్డుకోవచ్చని వ్యాఖ్యానించారు. డ్రోన్ కెమెరాలతో జేసీబీ వీడియోలు తీసిన ఐదుగురు విద్యార్థులను అరెస్టు చేశారని ఆయన మండిపడ్డారు.

## ఎస్ఆర్ఎస్ గడువు

## పొడిగించిన ప్రభుత్వం



**హైదరాబాద్:** లేఅవుట్ల క్రమబద్ధీ కరణ పథకం(ఎస్ఆర్ఎస్) రా యితీ గడువును తెలం గాణ ప్రభుత్వం పొడిగి ంచింది. ఏప్రిల్ నెలాఖరు వరకు పొడిగిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేసింది. గత నా లుగేళ్లుగా పెండిం గులో ఉన్న ప్లాట్లకు రిజిస్ట్రేషన్ చేసుకునే వీలును ప్రభు త్వం కల్పించిన విషయం తెలిసిందే. ఎల్ఆర్ఎస్ ఫీజును 25% రాయితీతో చెల్లించేందుకు మార్చి 31 వరకు గడువు ఇచ్చింది.

తాజాగా ఆ గడువును ఏప్రిల్ 30 వరకు పొడిగిస్తూ నిరయం తీసుకుంది. రాయితీపై ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించినప్పటికీ ఆశించిన మేర రిజిస్ట్రేషన్లు జరగలేదు. ప్రజల నుంచి ప్రభుత్వం అనుకున్నంతమేర స్పందన రాలేదు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం పొడిగింపు ఈ నిర?యం తీసుకుంది.

## బీఆర్ఎస్ నేతలతో కేసీఆర్ సమావేశం




**సిద్దిపేట జిల్లా:** బీఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు బుధవారం ఎర్రవల్లిలోని ఫామ్ హౌస్ ఉమ్మడి మెదక్ సంగారెడ్డి సిద్దిపేట జిల్లా బీఆర్ఎస్ నేతల సమావేశం అయ్యారు. కేటీఆర్ హరీష్ రావు పాటు సమావేశానికి ఉమ్మడి మెదక్ జిల్లా కీలక నేతలు హాజరయ్యారు. ఈ నెల 27న వరంగల్‌లో బీఆర్ఎస్ పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకలు ఘనంగా నిర్వహించాలని కేసీఆర్ ఆదేశించారు. ఇప్పటి నుంచే నియోజకవర్గాల వారిగా సన్నాహక సమావేశం పెట్టుకోవాలని నేతలకు దిశానిర్దేశం చేశారు. ఒక్కో నియోజకవర్గం నుంచి లక్ష మందికి తగ్గకుండా లక్షలాది మందితో సభ నిర్వహించేలా ప్లాన్ ఉండాలన్నారు. ఆ దిశగా ఫామ్ హౌస్‌కు చేరుకుంటున్న బీఆర్ఎస్ మాజీ తాజా ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీ లు.ముఖ్య నేతలకు కేసీఆర్ సూచనలు చేస్తున్నారు.కాగా ఉమ్మడి వరంగల్ జిల్లా నేతలతో ఎర్రవల్లి ఫామ్ హౌస్‌లో నిన్న(మంగళవారం) కేసీఆర్ భేటీ అయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ నెల 27వ తేదీన వరంగల్‌లో జరుగనున్న బీఆర్ఎస్ ఆవిరావే సభ ఏర్పాట్లపై చర్చించారు. బహిరంగ సభ ఏర్పాట్లపై వరంగల్ జిల్లా నేతలకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. పార్టీ స్థాపించి 25 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు బీఆర్ఎస్ నాయకులు శరవేగంగా ఏర్పాట్లు చేస్తున్నారు. సభా ఏర్పాట్లు, నిర్వహణ, జన సమీకరణ వంటి అంశాలపై కేసీఆర్ నేతలకు దిశా నిర్దేశం చేశారు.తెలంగాణ ప్రజానీకానికి మనోధైర్యం ఇచ్చేలా బీఆర్ఎస్ సిల్వర్‌జూబ్లీ సభ ఉండాలని కేసీఆర్ అన్నారు. బీఆర్ఎస్ సభకు వచ్చే జనానికి అనుగుణంగా విస్తృత ఏర్పాట్లు చేయాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. వరంగల్ బహిరంగ సభ తర్వాత గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు పార్టీ కమిటీలు వేసి.. ఆ తర్వాత శిక్షణ తరగతులు నిర్వహిస్తామని చెప్పారు. కేసీఆర్ ఆదేశాల మేరకు వరంగల్ సభను విజయవంతం చేస్తామని నేతలు హామీ ఇచ్చారు. తెలంగాణ ఉద్యమంలో అనేక సభలను నిర్వహించిన ఘనత వరంగల్‌కు ఉందని.. నాటి ఉద్యమ స్ఫూర్తితో మరోసారి పని చేస్తామని చెప్పారు.

అభివృద్ధిలో హైదరాబాద్‌తో పోటీపడేలా వరంగల్‌ను తీర్చిదిద్దిన ఘనత కేసీఆర్‌దేనని కొనియాడారు.బీఆర్ఎస్ సిల్వర్‌జూబ్లీ సభ కోసం ప్రజలు ఆతృతతో ఎదురుచూస్తున్నారని కేసీఆర్ అన్నారు. బీఆర్ఎస్ బహిరంగ సభకు ప్రజలు స్వఛ్ఛందంగా తరలివస్తారని చెప్పారు. బీఆర్ఎస్ సభకు సంబంధించి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.

# రేషన్ కార్డున్న ప్రతిఒక్కరికి సన్నబియ్యం అందజేత





**పేదోళ్ళు సన్నబియ్యం తినాలనే లక్ష్యం కాంగ్రెస్ పార్టీది నియోజక వర్గంలో నేటికి వెయ్యికోట్ల రూపాయలతో అభివృద్ధిమెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్**

**మెదక్ ఏప్రిల్ 2 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి** రేషన్ కార్డున్న ప్రతి ఒక్కరికి సన్నబియ్యం అందజేయడమే రాష్ట్ర ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ అన్నారు. బుధవారం మెదక్ పట్టణంలోని పోస్టాఫీస్ సమీపంలోని రేషన్ దుకాణంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన ఉగాది కానుకగా సన్నబియ్యం పథకాన్ని ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిలుగా జాయింట్ కలెక్టర్ నగేశ్, ఆర్డీఓ రమాదేవి, మెదక్ ఎమ్మార్వో లక్ష్మణ్ బాబు, ఆర్.ఐ. లక్ష్మణ్ లు పాల్గోన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదోళ్ళు సన్నబియ్యం తినాలనే ముఖ్య లక్ష్యం కాంగ్రెస్ ప్రభుత్వంది అని ఆయ గుర్తుచేశారు. అంతే కాకుండా పేదలకు రేషన్ కార్డులపై దొడ్డ బియ్యం బదులు సన్న బియ్యం ఇస్తామని అన్ని ప్రధాన పార్టీలు ఎన్నో ఏళ్లుగా చెబుతూనే వచ్చాయని ఆయన అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీల్లో ఇది కూడా ఒకటి అని ఆయన గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత ఖరీఫ్ సీజన్‌లో రైతుల నుండి క్వింటాకు రూ.500 బోనస్ ఇచ్చి 24 లక్షల టన్నుల సన్న వడ్లను కొనుగోలు చేసిందని ఆయన గుర్తుచేశారు. వాటిని మిల్లింగ్ చేయించి, వచ్చిన బియ్యాన్ని రేషన్ లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నట్లు స్పష్టం చేశారు. అంతే కాకుండా సంవత్సర కాలంలోనే మెదక్ నియోజక వర్గంలో దాదాపు వెయ్యి కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బొజ్జ పవన్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూడూరి ఆంజనేయులు గౌడ్, తాజా మాజీ మున్సిపల్ చైర్మెన్ తొడుపునూరి చంద్రపాల్, తాజా మాజీ కౌన్సిలర్ లు దాయర రాజలింగం, లక్ష్మినారాయణ గౌడ్, రాగి అశోక్, దొంతి లక్ష్మి ముత్యం గౌడ్, గోదల సాయి, దుర్గప్రసాద్, సమీ, బొద్దుల క్రిష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు లల్లూ, గూడూరి శంకర్, దేవులా, గాడి రమేశ్, నాగరాజు, బట్టి సాయి, అశోక్, ఎం.డి. సూఫి, ముజాంబిల్, మైసన్, అబ్బు, సాదిక్, కొండ శ్రీను, ప్రవీణ్, సుభాష్ చంద్రబోస్, చింతల శ్రీనివాస్, శివరామక్రిష్ణ, గంట రాజు లతో పాటు తదితరులు పాల్గోన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ నూతన ధర్మకర్తల మండలి సభ్యులను అభినందించిన మాజీమంత్రి కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్.



**కరీంనగర్, ఏప్రిల్ 02**

కరీంనగర్ నగరంలోని కమాన్ వద్ద గల శ్రీశ్రీశ్రీ పోతు లూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయం నూతన ధర్మకర్తల మండలి సభ్యులుగా నియా మకమైన సందర్భంగా ధర్మకర్తల మం డలి బాధ్యులు నేడు కరీంనగర్ ఎమ్మెల్యే గం గులను వారి నివాసంలో మర్యా దపూ ర్వకంగా కలి శారు పుష్పగుచ్ఛాన్ని అందించి శాలువాతో సన్మానించారు. అనంతరం ఈనెల ఆరవ తేదీన నిర్వహిం చనున్న శ్రీ సీతారా మచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవానికి రావాల్సిందిగా ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భ ంగా నూతనంగా ఎన్నికైన ధర్మక ర్తల మం డలిని ఎమ్మెల్యే గంగుల అభినందించి ఆల య అభివృద్ధికి తోడ్పడాలని వారికి సూచిం చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగుల వెంట మాజీ కార్పొరేటర్ నాంపల్లి శ్రీనివాస్, ధర్మ కర్తల మండలి చైర్మన్ ముత్తోజు రామ్ కు మార్, ధర్మకర్తలు వెంగళం రామకృష్ణ, ఏదు లాపురం మహేష్, గోగులకొండ నరసింహ చారి, వంగల నవీన్, గోగులకొండ కరుణాకర్ వెగ్గలం రామకృష్ణ, గోకుల కొండ నరసింహ చారి తదితరులున్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకం చారిత్రాత్మక పథకమని మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు తెలిపారు





**మెదక్ జిల్లా హవేలీ ఘనపూర్ మండలం ఏప్రిల్ 2 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి** మంగళవారం హవేలీ గన్ పూర్ మండలంలో అదనపు కలెక్టర్ నగేష్, ఆర్డీవో రమాదేవి, తాసిల్దార్ సింధూ రేణుక, జిల్లా సివిల్ సప్లై అధికారి సురేష్ రెడ్డి, డిఎం సివిల్ సప్లై, ఇతర ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులతో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు ప్రారంభించారు, అనంతరం లబ్ధిదారులకు బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ శాసనసభ నియోజకవర్గంలో 72, వేలమందికి సన్న బియ్యం పథకం ద్వారా లబ్ధి చేకూరుతుందని, ప్రజా ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డ్ కలిగిన లబ్ధిదారులు అందరూ సన్న బియ్యంతో సంతృప్తిగా భోజనం చేయాలనే ఉద్దేశంతో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. ఈ సన్న బియ్యం పథకం ఇంటిలో ఎంతమంది ఉంటే అంతమందికి మనిషికి 06 కేజీలు చొప్పున అందిస్తున్నట్లు వివరించారు నాణ్యమైన గుణాత్మక విద్య ఆనందించాలని ఉద్దేశంతో గన్ పూర్ మండల విద్యార్థిని విద్యార్థులకు పాఠశాలలు అందుబాటులోకి తీసుకువచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇందిరమ్మ రాజ్యం,ప్రజా ప్రభుత్వం, ఏర్పడిన సంవత్సర కాలంలోనే 30 వేల కోట్ల రూపాయలతో రైతు బీమా రైతు భరోసా అందించినట్లు తెలిపారు మెదక్ నియోజకవర్గాన్ని. అభివృద్ధి, సంక్షేమాన్ని భవిష్యత్తులో ఇంకా అగ్రగామిగా నిలిపేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు లక్కర్స్ శ్రీనివాస్ మెదక్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పరశురాం గౌడ్ జిల్లా నాయకులు ఆదిల్ పాషా మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు మొండి పద్మారావు ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు

## దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలకు ఎమ్మెల్యే గంగులను ఆహ్వానించిన విద్యానగర్ బీరప్ప కురుమ యువజన సంఘం



**కరీంనగర్, ఏప్రిల్ 02** కురుమల ఆరాధ్య దైవం దొడ్డి కొమురయ్య 98వ జయంతిని పురస్కరించుకుని విద్యానగర్లో నిర్వహించబోయే దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలకు హాజరు కావాలని కోరుతూ..కమిటీ బాధ్యులు మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ను ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛాన్ని అందించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగుల వెంట బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు తొంటి రాజేందర్ కమిటీ బాధ్యులు బండారి శేఖర్, మ్యాకల సంజీవ్, ఎల్కపెల్లి రాజేష్, చిగుర్ల రాజు, కర్రే రాజేందర్, సంద సంతోష్, బొడపట్ల కుమార్, కంబల్ల సంజీవ్ లు ఉన్నారు.

## హవేలీ ఘన్పూర్ మండలం రేషన్ షాపులను తనిఖీ చేసిన కలెక్టర్

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**





**మెదక్ జిల్లా హవెళి ఘనపూర్ మండలం ఏప్రిల్ 2 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి** సన్న బియ్యం పంపిణీ ద్వారా పేదలకు మరింత లబ్ధి చేకూరుతుందని లిజిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు.బుధవారం, హవేలీఘన్పూర్ మండలంలోని రేషన్ షాపులో ఏర్పాటు చేసిన సన్న బియ్యం పంపిణీ లబ్ధిదారులతో జిల్లా కలెక్టర్ ముఖాముఖి నిర్వహించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్లిప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీని ప్రారంభించిన నేపథ్యంలో, లబ్దిదారులకు సజావుగా బియ్యం పంపిణీ చేస్తున్నారా లేదా అని పరిశీలన జరిపారు. స్వయంగా మీ కుటుంబంలో ఎంతమంది నివాసం ఉంటున్నారు,.రేషన్ కార్డులు కలిగిన కుటుంబాలలోని సభ్యుల సంఖ్యకు అనుగుణంగా బియ్యం నిల్వలు కేటాయించబడ్డాయా అని ఆరా తీశారు. ఇప్పటి వరకు ఎంత పరిమాణంలో బియ్యం పంపిణీ జరిగింది, ఇంకా ఎంత మందికి పంపిణీ చేయాల్సి ఉంది తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారురేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి నిరుపేదకు లాభం చేకూర్చే విధంగా సన్న బియ్యం పంపిణీ పథకం కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభి ంచిందన్నారు. ప్రభుత్వం పంపిణీ చేసే ఫోర్టిఫైడ్ రేషన్ బియ్యంలో అత్యధిక విలువ గల పోషకాలు, విటమిన్లు కలిగి ఉంటాయని తెలిపారు. రేషన్ కార్డు లబ్ధిదారులకు ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున ప్రభుత్వం ఉచితంగా అందజేస్తుందన్నారు. ఈ సన్న బియ్యాన్ని ప్రజలంతా వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో హవేలీ ఘన్పూర్ తాసిల్దార్ సింధూ రేణుక, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు లక్కర్స్ శ్రీనివాస్ మెదక్ కాంగ్రెస్ జిల్లా యూత్ అధ్యక్షుడు పరుశురాం గౌడ్ అసెంబ్లీ యూత్ అధ్యక్షులు ఆదిల్ పాషా మండల యూత్ అధ్యక్షుడు రిజ్వాన్ మొండి పద్మారావుసంబంధిత ఇతర ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## ఒలంపియాడ్ లో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ



**కరీంనగర్/హుజూరాబాద్, ఏప్రిల్ 02**

జాతీయ స్థాయిలో నిర్వహించిన ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలింపియాడ్ (ఐ.ఎన్.టి.ఎస్.ఓ) పరీక్షలో హుజురాబాద్ పట్టణంలోని శ్రీ కాకతీయ పాఠశాల (శ్రీ చైతన్య కరికులం) విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ మాట్ల సందీప్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జాతీయ స్థాయిలో మొదటి స్థానంలో మాడిశెట్టి శ్రీహర్షిత, రెండవ స్థానంలో చిలకమారి హర్షిత, మూడో స్థానంలో సకినపల్లి శ్రీజ, దెనికన మేఘన్ష్, నాలుగో స్థానంలో భారత సాత్విక, పల్లేని సాయి, ఐదో స్థానంలో పడాల అభినందిక, పొద్దుటూరి సహస్ర రెడ్డి లు గోల్డ్ మెడల్స్, ప్రైజ్ లు, సర్టిఫికేట్లు సాధించినట్లు తెలిపారు. వీరితో పాటు 78 మందికి కన్సోలేషన్ ప్రైజ్ లు, ఏడుగురికి స్పెషల్ ప్రైజ్ లు, పొందారని చెప్పారు. పాఠశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం ముద్రకోల రాజు, కోఆర్డినేటర్ ప్రవీణ్, డిన్ శ్రీనివాస్, రజిత, మల్లేష్, అనూష, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

## మైనర్లకు సరదా కోసం బైక్ లు ఇస్తే మీ జీవితలో కొత్త ప్రాబ్లమ్స్ కొని తెచ్చుకునట్లే

**పిల్లల ఈత సరదా తల్లిదండ్రులకు తీరని దుఃఖాన్ని మిగిలించవద్దు ఎస్పీడి.ఉదయ్ కుమార్ రెడ్డి**



**మెదక్ ఏప్రిల్ 2 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి** మెదక్ జిల్లా పోలీసు కార్యలయంలో ఎస్పీ డి.ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వెసవి సెలవులు సమీపిస్తుడడంతో పిల్లలు బావులలో, చెరువులలో, వాగులో, ఈతకు వెళ్లే పిల్లల విషయంలో తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలన్నారు. లేదంటే ఈత సరదా ప్రమాదంగా మారే అవకాశం ఉందని తెలిపారు. పిల్లలకు నీటి లోతు తెలవనందున అందులోకి జారీ చనిపోవడం జరుగుతుందన్నారు. కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన భాధ్యత తల్లిదండ్రులపైనే ఉందన్నారు. ఏదైనా ప్రమాదం జరగకముందుకు జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యమని తెలిపారు. అదేవిదంగా చిన్న పిల్లలకు వాహనాలను ఇవ్వకూడదని మైనర్ డ్రైవింగ్ చేసే వారిని పాటుకొని వాహన యజమానుల పై కేసు నామోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. పిల్లలు మీ సరదా కోసం తలిదండ్రులకు తీవ్ర విషాదాన్ని మిగిల్చవద్దు అని అన్నారు. వీలైనంత వరకు పిల్లలను ఇంట్లోనే ఉంచుకుని ఏమైనా కొత్త విషయాలు నేర్పించాలని సూచించారు. వేసవిలో క్రీడా శిక్షణ కేంద్రాలకు పంపి మీ పిల్లలలో క్రీడా స్ఫూర్తి ని పెంపొంధిచలన్నారు. ఎంతో భవిష్యత్తు ఉన్న పిల్లలు అర్థాంతంగా చనిపోతే తల్లిదండ్రుల మనోవేదన ఎవ్వరూ తీర్చలేనిదని పేర్కొన్నారు. పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి సూచించారు.

## జాతీయస్థాయిలో శ్రీ చైతన్య విద్యార్థుల దత్తా



**కరీంనగర్/హుజూరాబాద్, ఏప్రిల్ 02**

జాతీయ స్థాయిలో నిర్వహించిన ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలింపియాడ్ (ఐ.ఎన్.టి.ఎస్.ఓ) పరీక్షలో ఎల్కతుర్తి మండలం ఇందిరానగర్ లోని శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ పాకాల రాజిరెడ్డి తెలిపారు. పాఠశాల విద్యార్థులు 325 మంది ఒలంపియాడ్ పరీక్షలు రాయగా 248 మంది విద్యార్థులు జాతీయ స్థాయిలో బహుమతులు పొందారు. జాతీయ స్థాయిలో విద్యార్థిని చిదురాల హారిక గ్రాండ్ ప్రైజ్ (లాప్ టాప్, గోల్డ్ మెడల్, సర్టిఫికెట్) ను గెలుచుకుంది. జాతీయ స్థాయిలో మొదటి స్థానంలో వేముల ఆర్యన్, రెండవ స్థానం లో పిట్టల రిత్విక్, మూడో స్థానంలో రావుల మేఘన శ్రీ, నాలుగు స్థానంలో కొత్తపల్లి హర్షిత, ఐదో స్థానంలో పానుగంటి పూజ, గుర్రం పూర్వితేజ లు గోల్డ్ మెడల్స్, బహుమతులు, సర్టిఫికేట్లు సాధించారు. వీరితోపాటు 242 మంది విద్యార్థులు జాతీయస్థాయిలో కన్సోలేషన్ బహుమతులు, గోల్డ్ మెడల్స్, సర్టిఫికేట్లు సాధించారు. ఈ ఒలింపియాడ్ పరీక్షలో సత్తా చాటిన విద్యార్థులను ప్రిన్సిపాల్ రాజిరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య, ఏజీఎం పద్మాకర్, కోఆర్డినేటర్ తిరుమల్ రెడ్డి, డీన్ రజనీకాంత్, సీ ఇంచార్జీ మధు, ప్రైమరీ ఇంచార్జి గౌసియా, ఒలింపియాడ్స్ ఇంచార్జులు కావ్యశ్రీ, హరిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం

**- పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి**



**తూప్రాన్, ఏప్రిల్ 02, మెదక్ టుడే న్యూస్.** తెలంగాణ రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా ముందుకు తీసుకెళ్తున్న సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి బుధవారం తూప్రాన్ లో పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ సుహాసిని రెడ్డి, సిద్ధిపేట జిల్లా డిసిసి అధ్యక్షుడు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి, ఫుడ్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గంగుమల్ల ఎలక్షన్ రెడ్డి, మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ జ్యోతి కృష్ణ, వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్, కౌన్సిలర్ లు పల్లెర్ల రవీందర్ గుప్త, జిన్నా భగవాన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు.ర్యాకల కృష్ణ గౌడ్, బజారు విశ్వరాజు, ఇమామ్ పూర్ ఉప సర్పంచ్ బక్క సత్యనారాయణ గౌడ్, నాగులపల్లి సర్పంచ్ భగవాన్ రెడ్డి, పడాలపల్లి సిద్ధిరాములు గౌడ్, కొత్తపల్లి నర్సింలు, గుర్రం రాము, రామునిగారి నాగరాజు గౌడ్, ఉమర్ భాయ్, హజార్, సమీర్, ఆసును భాయ్, షరీఫ్ భాయ్ షారుక్ భాయ్ పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో మెదక్ నియోజకవర్గం అగ్రగామిగా నిలుస్తుందని నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావ్ తెలిపారు.





**మెదక్ జిల్లా రామాయణపేట మండలం ఏప్రిల్ 2 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి** బుధవారం రామాయంపేట మండలంలో ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు పర్యటించారు. దామరచెరువు గ్రామంలో బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం మున్సిపాలిటీ పరిధిలోని పలువార్డుల్లో సుమారు రూ.14.50కోట్లతో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ రామాయంపేట పట్టణ, మండల అభివృద్ధికి 30 కోట్ల రూపాయలు నిధులు వెచ్చించడం జరిగిందని పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించినట్లు చెప్పారు. ఈరోజు ప్రత్యేకంగా 14 కోట్ల 50 లక్షల రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమాలు పనులు ప్రారంభించడం జరిగిందని తెలిపారు.ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే దారిద్య రేఖకు దిగువన ఉన్న నిరుపేద కుటుంబాలకు సంక్షేమ పథకాలు అందే విధంగా నిరంతరం కృషి చేస్తున్నామన్నారు రామాయణపేట పట్టణంలో గత పది సంవత్సరాల్లో చేయని అభివృద్ధి పనులు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన సంవత్సరం కాలంలోనే ఎంతో అభివృద్ధి జరిగినట్టు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు.మున్సిపాలిటీ వార్డులలో సన్న బియ్యం పథకాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చిన ఆరు గ్యారెంటీలను నెరవేరుస్తూనే ప్రభుత్వ ఉద్యోగ నియమాలు చేపట్టామని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ పథకాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ పథకం అమలుతో నిరుపేదలకు సన్నబియ్యంతో కూడిన ఆహారం అందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట తాసిల్దార్ రజిని, డి ఎం సివిల్ సప్లై సురేష్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు సుబ్రత్ రావ్ సారఫు యాదగిరి సంబంధిత ఇతర ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# రోగాల పుట్టలే !

పీల్చే గాలి..తాగే నీరు..తినే ముద్ద..అన్నీ కలుషితమైతే..దేహమంతా రోగాల పుట్టే కదా ! చేసే వాగ్దానాలు..చూసే చూపులు..వేసే అడుగులు అన్నీ అవినీతి మార్గాలైతే ..రాజకీయాలన్నీ అక్రమార్జనలే కదా ! చేసే ఆలోచనలు..పలికే పలుకులు..చేసే పనులు. .అన్నీ అమానవీయమైతే ..సమాజమంతా సంఘర్షణలే కదా !మధుపాళీ

# ఒలంపియాడ్ ఫలితాల్లో శ్రీ చైతన్య విద్యార్థుల సత్తా








**కరీంనగర్,** స్థానిక ముకరంపుర లోని శ్రీ చైతన్య ఐపిఎల్ పాఠశాల విద్యార్థులు ఒలంపియాడ్ ఫలితాల్లో విజయ దుదింబి మోగించారని పాఠశాలల ఏజీఎం ఎం.రాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ ఎం సునీల్ కాంత్ మాట్లాడుతూ అప్డేట్ విభాగంలో ఆరవ తరగతి విద్యార్థులు ఇద్దరూ ఏడవ తరగతి విద్యార్థులు ఇద్దరూ ఎనిమిదవ తరగతి విద్యార్థులు నలుగురు తొమ్మిదవ తరగతి విద్యార్థులు ఇద్దరూ పదవ తరగతి విద్యార్థులు ఒకరు,ఇంగ్లీషు విభాగంలో ఆరవ తరగతి విద్యార్థులు ఇద్దరూ ఏడవ తరగతి విద్యార్థులు ముగ్గురు ఎనిమిదవ తరగతి విద్యార్థులు ఆరుగురు 9వ తరగతి విద్యార్థులు ఆరుగురు పదవ తరగతి విద్యార్థి ఒకరు,మ్యాథ్స్ విభాగంలో ఆరవ తరగతి విద్యార్థులు నలుగురు ఏడవ తరగతి విద్యార్థులు ఐదుగురు ఎనిమిదవ తరగతి విద్యార్థులు ఐదుగురు 9వ తరగతి విద్యార్థులు నలుగురు పదవ తరగతి విద్యార్థులు ఇద్దరూ, సైన్స్ విభాగంలో ఆరవ తరగతి విద్యార్థులు ఒకరు ఏడవ తరగతి విద్యార్థులు ఇద్దరు ఎనిమిదవ తరగతి విద్యార్థులు ఐదుగురు 9వ తరగతి విద్యార్థులు ఒక్కరు పదవ తరగతి విద్యార్థి ఒక్కరు వెరసి మొత్తం పాఠశాల నుండి 61 మంది విద్యార్థులు వివిధ బహుమతులు సాధించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల కో-ఆర్డినేటర్ పి ప్రవీణ్, ఐపీఎల్ ఇన్చార్జ్ మోహన్, ఒలింపియాడ్ ఇన్చార్జ్ విష్ణువర్ధన్, ఏవో మనోహర్ రెడ్డి,అధ్యాపక బృందం అధ్యాపకేతర బృందం పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సర్దార్ సర్వారాయ్ పాపన్న గౌడ్ 315 వ వర్ధంతి సందర్భంగా మెదక్ పట్టణంలో భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా అధ్యక్షుడు గడ్డం కాశీనాథ్ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు.




**మెదక్ ఏప్రిల్ 2 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి** ఈ సందర్భంగా గడ్డం కాశీనాథ్ మాట్లాడుతూ బహుజన పోరాటయోధుడు సర్వారాయ్ పాపన్న గౌడ్ వారి ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలంగాణ తొలి బహుజనుల హక్కుల కోసం పోరాడిన ధీరోదాత్తుడు.. కులం మతం జాతి విభేదాలు లేకుండా నవ సమాజ నిర్మాణం కోసం పోరాటం చేసిన గొప్ప యోధుడు సర్వారై పాపన్న గౌడ్ అని కొనియాడారు 17వ శతాబ్దంలో బహుజన రాజుగా చరిత్రలో నిలిచారని గోల్కొండ నవాబులకు సైతం తన పోరాట ప్రతిఘటన తెలియచేసి మొగల్ సామ్రాజ్య గుండెలలో నిద్దుర పోయిన ధీరుడని తెలిపారు.. భారతదేశంపై పోరుగు దేశాల వారు ఈ దేశ సంపదను దోచుకు వెళ్తుంటే చూస్తూ ఊరుకోమని సామ్రాజ్యవాద కాంక్షతో దేశాన్ని మరీ ముఖ్యంగా తెలంగాణ ప్రాంతాన్ని పట్టిపీడిస్తున్న మొగల్ సామ్రాజ్య అరాచకాలను భూస్వాములను దొరల గుత్తాధిపత్యాన్ని ఎదిరించి తానే సొంతగా ఒక రాజ్యాన్ని ఏర్పాటు చేసుకొని 12 వేల సైన్యంతో ఏకంగా గోల్కొండ కోటను ఏలిన ధీరుడిగా చరిత్రకెక్కిన ఒక బహుజన వీరుడి గురించి మనం మననం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు .. పాపన్న గౌడ్ చరిత్ర నేటి భావితరాలకు తెలియజేయాల్సినటువంటి అవసరం ఉందని పాఠ్యాంశాల్లో సర్దార్ సర్వారై పాపన్న గౌడ్ జీవిత చరిత్రను వారి ఆశయ సాధనలను ముద్రించాలని భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా తరపున కోరుతున్నట్లు తెలిపారు.... భారతీయ జనతా పార్టీ మెదక్ జిల్లా మాజీ అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ మాట్లాడుతూ సామాన్య కుటుంబంలో జన్మించి తెలంగాణను ఏలిన మరో శివాజీగా పేర్కొన్నారు వారి వర్ధంతిని పురస్కరించుకొని మెదక్ పట్టణ అధ్యక్షుడు నాయిని ప్రసాద్. జిల్లా కన్వీనర్. సుభాష్ గౌడ్ బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు సతీష్ పటేల్ మహిళ అధ్యక్షురాలు బెండవీన ఆకుల రాము రంజిత్ రెడ్డి సన్నీ కిరణ్ నారాయణ భాను సాయి.. మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి బక్క వారి.. శివ తదితరులు పాల్గొన్నారు

# సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మకం

**తూప్రాన్ లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన గ్రంథాలయ చైర్మన్ సుహాసిని రెడ్డి**



**తూప్రాన్, ఏప్రిల్ 02, మెదక్ టుడే న్యూస్.** తూప్రాన్ పట్టణంలోని 14వ చౌక ధరలు దుకాణంలో బుధవారం మెదక్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ సుహాసిని రెడ్డి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ చేయడం చరిత్రాత్మకం అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఉగాది కానుక గా ప్రారంభించిన సంగతి తెలిసిందే అని అన్నారు. నిరుపేదలకు సన్న బియ్యం పంపిణీ చేయడంతో నిరుపేదలు సంతోషంగా ఉన్నారని ప్రభుత్వం పెదాలకు పెద్దపీట వేసి సన్న బియ్యం పంపిణీ చేస్తుందన్నారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రం నెంబర్ వన్ గా ఉందని ఇందుకు కృషి చేసిన సి.ఏం. రేవంత్ రెడ్డి కి ప్రజలు బ్రహ్మ రథం పడుతున్నారని అన్నారు. రాష్ట్రంలో పేదల ఆహార భద్రతకు ప్రభుత్వం పెద్దపీట వేసింది. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న తెల్ల రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీ ప్రారంభం కానుంది. రెండు రోజుల కిందట హుజూర్‌నగర్ వేదికగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా లాంఛనంగా ప్రారంభమైన సన్న బియ్యం పంపిణీ నేటి నుండి తూప్రాన్ పట్టణంలో ఆరంభం కానుంది. రాష్ట్ర జనాభాలో 85 శాతం మంది పేదలకు ప్రజా పంపిణీ వ్యవస్థ కింద నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ కానుండటం విశేషం అని అన్నారు. రాష్ట్రంలో ప్రజా పంపిణీ వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పు తెచ్చిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి కి దక్కుతుందని అన్నారు. నేటి నుంచి చౌక ధరల దుకాణాల ద్వారా నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ ప్రక్రియ ప్రారంభం కానుందన్నారు. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న తెల్ల రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు సంబంధించి ప్రతి ఒక్కరికీ 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేయనున్నారు. ఉగాది పండుగ పురస్కరించుని మార్చి 30వ తేదీన సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ పట్టణంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా లాంఛనంగా ప్రారంభమైందన్నారు. సోమవారం రంజాన్ పర్వదినం అనంతరం 2వ తేదీ బుధవారం ఉత్సాహపూరిత వాతావరణం నడుమ తూప్రాన్ లో సన్న బియ్యం పంపిణీ చేసేందుకు పౌర సరఫరాల శాఖ ద్వార పెదలకు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్ధిపేట జిల్లా డిసిసి అధ్యక్షుడు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి, ఫుడ్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గంగుమల్ల ఎలక్షన్ రెడ్డి, ఆర్డీవో జయచంద్రారెడ్డి, ఎమ్మార్వో విజయలక్ష్మి, డిప్యూటీ తహసీల్దార్ ప్రభూ, అర్.ఐ ప్రేమ్ కుమార్, మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ జ్యోతి కృష్ణ, వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్, కౌన్సిలర్ లు పల్లెర్ల రవీందర్ గుప్త, జిన్నా భగవాన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు.ర్యాకల కృష్ణ గౌడ్, బజారు విశ్వరాజు, ఇమామ్ పూర్ ఉప సర్పంచ్ బక్క సత్యనారాయణ గౌడ్, నాగులపల్లి సర్పంచ్ భగవాన్ రెడ్డి, పడాలపల్లి సిద్ధిరాములు గౌడ్, కొత్తపల్లి నర్సింలు, గుర్రం రాము, రామునిగారి నాగరాజు గౌడ్, ఉమర్ భాయ్, హజార్, సమీర్, ఆసును భాయ్, షరీఫ్ భాయ్ షారుక్ భాయ్ పాల్గొన్నారు.

# బహుజనులకు స్ఫూర్తి దాత సర్వాయి పాపన్న.

**- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ.**




**సంగారెడ్డివార్తలు:** బహుజనులందరికీ స్ఫూర్తిదాత సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. 315 వ వర్ధంతి సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ సంగారెడ్డి లోని తన నివాసంలో పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జోగిపేట మార్కెట్ కమిటీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి, జోగిపేట మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ సురేందర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు సంగమేశ్వర్ గౌడ్, డాకూర్ వెంకటేష్, సామాజికవేత్త కృష్ణ గౌడ్, కాంగ్రెస్ యువ నాయకులు విశ్వం గౌడ్, బీసీ సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిసి రిజర్వేషన్ పెంచడం సంతోషం.




**సంగారెడ్డి వార్తలు:** తెలంగాణ రాష్ట్రం లో బీసీ రిజర్వేషన్ 42% పెంచుతూ అసెంబ్లీ లో చేసిన ఆమోదం పొందినందుకు ఢిల్లీ లో జంతర్ మంతర్ వద్ద తూర్పు జగ్గారెడ్డి, తూర్పు నిర్మల రెడ్డి గారి చిత్రపటానికి లాడే బాలు ఆధ్వర్యం పాలాభిషేకం చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో బీసీ యూత్ జిల్లా అధ్యక్షుడు గోరుగంటి రమేష్ కుమార్ ,బీసీ సంగారెడ్డి నియోజవర్గం అధ్యక్షులు లాడే బాలు ,బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు జగదీశ్ ,బీసీ నాయకులు యాదగిరి ,మణికంఠ ,సంజయ్ సాయి నిరంజన్ కార్తీక్ మరియు బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు .

# ఐఐటీల్లో శాస్త్ర సాంకేతిక విద్యా ప్రమాణాలు తగ్గుతున్నాయా !

భూటాన్, మాల్దీవ్స్ లాంటి సార్క్ దేశాలతో పోల్చితే భారత ప్రభుత్వం విద్యకు కేటాయిస్తున్న బడ్జెట్ చాలా తక్కువగా ఉంటున్నదని ఇటీవల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ అధ్యయన నివేదిక స్పష్టం చేస్తున్నది. దీనికి తోడుగా గత విద్యా సంవత్సరాలతో పోల్చితే 2023 - 24లో ఐఐటిలో బి టెక్ చేసిన విద్యార్థినీవిద్యార్థుల ప్రాంగణ నియామకాలు 10 శాతం వరకు తగ్గాయనే ఆశ్చర్యకరమైన విషయాన్ని కూడా వెల్లడించడం విశ్మయాన్ని కలిగిస్తున్నది. 2021- 22లో భూటాన్‌లో విద్యకు 7.47 శాతం నిధులు, మాల్దీవుల్లో 4.67 శాతం కేటాయించగా భారత ప్రభుత్వ విద్య కేటాయింపులు 4.12 శాతం మాత్రమే ఉండడం గమనించారు. నూతన విద్య విధానం-2020 అమలు సజావుగా, సత్ఫలితాల దిశగా పయనించడానికి కేటాయింపులు పెంచాల్సిన అవసరం ఉందని కూడా సిఫార్సు చేయడం సముచితంగా ఉన్నది. ఐఐటి, ఐఐఐటి, ఎన్ఐటిల్లో తగ్గిన ప్రాంగణ నియామకాలు: ఐఐఎం ప్రాంగణ నియామకాల్లో మెరుగైన ఫలితాలు సాధించినప్పటికీ ప్రతిష్టాత్మక ఐఐటి, ఐఐఐటి సంస్థల్లో 2021 - 22తో పోల్చితే 2023 - 24లో ప్రాంగణ నియామకాలు 10 శాతం వరకు తగ్గాయని కమిటీ అధ్యయనంలో తేలింది. దేశవ్యాప్త 23 ఐఐటీల్లో ఐఐటి-వారణాసి మినహ (2021-22లో 83.15 శాతం నుంచి 2023-24లో 88.04 శాతానికి పెరగడం గమనించారు) మిగిలిన 22 ఐఐటీల్లో బి టెక్ పూర్తి చేసిన యువత క్యాంపస్ ప్లేస్మెంట్లు తగ్గడం కొంత కలవరానికి కారణం అవుతున్నది. ఐఐటీ - మద్రాస్‌లో 2021-22లో 85.71 శాతం నుంచి 2023-24లో 73.29 శాతానికి తగ్గడం గమనించారు. అదే విధంగా ఐఐటి-బాంబేలో 96.11 శాతం నుంచి 83.39 శాతానికి, ఐఐటి - కాన్పూర్‌లో 93.63 శాతం నుంచి 82.48 శాతానికి, ఐఐటి-ఢిల్లీలో 87.69 శాతం నుంచి 72.81 శాతానికి, ఐఐటి-గౌహతిలో 89.77 శాతం నుంచి 79.10 శాతానికి, ఐఐటి-రూర్కీలో 98.54 శాతం నుంచి 79.66 శాతానికి, ఐఐటీ - హైదరాబాద్?లో 86.52 శాతం నుంచి 69.33 శాతానికి, ఐఐటి-ధార్వాడ్‌లో 90.20 శాతం నుంచి 65.56 శాతానికి, ఐఐటి-జమ్మూలో 92.08 శాతం నుంచి 65.56 శాతానికి, ఐఐటి-జమ్మూలో 92.08 శాతం నుంచి 70.25 శాతానికి ప్రాంగణ నియామకాలు తగ్గడం గమనించారు. ఐఐటీల్లో ప్రాంగణ నియామకాలు తగ్గడానికి కారణాలు: ఐఐటి, ఐఐఐటీ, ఎన్ఐటీల్లో ప్రాంగణ నియామకాలు తగ్గడానికి యువత ఉన్నత విద్యకు మొగ్గు చూపడం, ఔత్సాహిక వ్యాపారవేత్తలుగా మారడం, జాబ్ మార్కెట్‌లో వచ్చిన మార్పులు, ఆధునిక నాణ్యమైన బోధనల్లో కొంత అలసత్వం లాంటివి ముఖ్య కారణాలుగా చెప్పబడ్డాయి. అదే విధంగా ఎంఎన్‌సిలు ప్రాంగణ నియామకాల్లో అందించే వార్షిక వేతనాలు లేదా ప్యాకేజీల్లో కోతలు కూడా గమనించబడినవి. ఆధునిక శాస్త్ర సాంకేతిక విద్యాబోధనల్లో సకారాత్మక మార్పులు రావాలని, అధ్యాపకులకు దశల వారీగా ఆధునిక టెక్నాలజీ రంగాల్లో శిక్షణలు ఇవ్వాలని, క్యాంపస్-పరిశ్రమల ధ్య అంతరాలను చెరిపి వేయాలని కూడా స్టాండింగ్ కమిటీ సిఫార్సు చేయడం సముచితంగా ఉన్నది. ఎన్ఐటీల్లో వార్షిక వేతనాల ప్యాకేజీల సగటు కనిష్ఠంగా ?5 లక్షల నుంచి అత్యధికంగా ?15 లక్షల వరకు మాత్రమే అందించడం విచారకరం. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల మధ్య విభేదాలు: తగ్గాయనే ఆశ్చర్యకరమైన విషయాన్ని కూడా వెల్లడించడం విశ్మయాన్ని కలిగిస్తున్నది. 2021- 22లో భూటాన్‌లో విద్యకు 7.47 శాతం నిధులు, మాల్దీవుల్లో 4.67 శాతం కేటాయించగా భారత ప్రభుత్వ విద్య కేటాయింపులు 4.12 శాతం మాత్రమే ఉండడం గమనించారు. నూతన విద్య విధానం-2020 అమలు సజావుగా, సత్ఫలితాల దిశగా పయనించడానికి కేటాయింపులు పెంచాల్సిన అవసరం ఉందని కూడా సిఫార్సు చేయడం సముచితంగా ఉన్నది. ఐఐటి, ఐఐఐటి, ఎన్ఐటిల్లో తగ్గిన ప్రాంగణ నియామకాలు: ఐఐఎం ప్రాంగణ నియామకాల్లో తమిళనాడు, కేరళ, పశ్చిమ బెంగాల్ లాంటి రాష్ట్రాలు కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన విద్యా విధానం-2020 అమలుకు సిద్ధంగా లేకపోవటంతో సర్వశిక్ష అభియాన్, పిఎం అలసత్వం లాంటివి ముఖ్య కారణాలుగా చెప్పబడ్డాయి. అదే విధంగా ఎంఎన్‌సిలు ప్రాంగణ నియామకాల్లో అందించే వార్షిక వేతనాలు లేదా ప్యాకేజీల్లో కోతలు కూడా గమనించబడినవి. ఆధునిక శాస్త్ర సాంకేతిక విద్యాబోధనల్లో సకారాత్మక మార్పులు రావాలని, అధ్యాపకులకు దశల వారీగా ఆధునిక టెక్నాలజీ రంగాల్లో శిక్షణలు ఇవ్వాలని, క్యాంపస్-పరిశ్రమల ధ్య అంతరాలను చెరిపి వేయాలని శ్రీ పథకాలకు దూరంగా ఉన్నాయనే కారణాలతో ఆయా రాష్ట్రాలకు విద్యా నిధుల విడుదలను ఆపి వేయడం జరిగిందని, ఇది మంచి పరిణామం కాదని కూడా కమిటీ అభిప్రాయపడింది. తమిళనాడుకు చెందిన దాదాపు 2,152 ?1,000 కోట్లు, కేరళకు చెందిన ?1,000 కోట్లు, పశ్చిమ బెంగాల్‌కు చెందిన ? 860 కోట్ల నిధులు కేంద్ర ప్రభుత్వం విడుదల చేయడం లేదని తేలింది. దేశం గర్వించదగిన అంతర్జాతీయ స్థాయి ఐఐటీల్లో సహితం ప్రాంగణ నియామకాలు తగ్గడం అనే అంశాన్ని తేలికగా తీసుకోకుండా సత్వరమే యువతలో అత్యాధునిక నైపుణ్యాల శిక్షణలు అమలు చేయడం మాత్రమే ఏకైక మార్గమని కమిటీ అభిప్రాయపడుతూ ఐఐటీలకు సూచనలు చేసింది. రానున్న రోజుల్లో ఐఐటీల్లో దాదాపు 100 శాతం వరకు ప్రాంగణ నియామకాలు సుసాధ్యం కావాలని, ఆ దిశగా కేంద్ర ప్రభుత్వంతో పాటు ఐఐటీ యాజమాన్యాలు కూడా వడి వడిగా అడుగులు వేయాలని కోరుకుందాం.డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

# సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన జి.వి రమణ..





**కరీంనగర్ పట్టణం** అశోక్ నగర్ లోని రేషన్ షాప్ నెంబర్ 106 లో బుధవారం రోజున సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక బిజెపి నాయకులు జి వి రమణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా సమయం నుండి నేటి వరకు ప్రతి ఒక్కరికి ఐదు కిలోల ఉచిత రేషన్ అందిస్తున్న ఘనత మోదీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. కిలో రేషన్ బియ్యం కోసం కేంద్ర ప్రభుత్వం రూ. 40 ఖర్చుపెడుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఐదు కిలోలకు అదనంగా రాష్ట్ర ప్రభుత్వం ఒక కిలో మాత్రమే ఇస్తుందనే విషయాన్ని ప్రజలు గ్రహించాలన్నారు. అలాగే రేషన్ బియ్యం కోసం కేంద్రం నలభై రూపాయలు ఖర్చు చేస్తే, రాష్ట్ర ప్రభుత్వం పది రూపాయలు ఖర్చు చేసి నేడు సన్న బియ్యం పంపిణీ చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం సొమ్ముతో కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పలకు పోతూ ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు.

RNI NO : TELTEL/2023/88524
మెదక్ టుడే
MEDAK TODAY
గురువారం, ఏప్రిల్ 03 2025

## మీ కష్టాలను కళ్లారా చూశా..

### ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం నారా లోకేష్



**ప్రకాశం జిల్లా :**ఉమ్మడి ప్రకాశం జిల్లాలకు గత వైసీపీ ప్రభుత్వం చేసింది శూన్యమని విమర్శించారు మంత్రి నారా లోకేష్. ఉన్న పరిశ్రమలను కూడా తమిరికొట్టిన చరిత్ర వారిదని ఆరోపించారు. జగన్ పాలనలో ఒక్క కొత్త కంపెనీ అయినా వచ్చిందా అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతికి బాటలు వేస్తున్నామని చెప్పారు. ఇప్పటికే రూ. 8 లక్ష కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు కుదుర్చుకున్నామని తెలిపారు.ప్రకాశం జిల్లా పీసీ పల్లి మండలం దివాకరపల్లి సమీపంలో రిలయన్స్ సంస్థ ఏర్పాటు చేయనున్న కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్ (సీబీజీ)కు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో లోకేష్ మాట్లాడుతూ గత వైసీపీ పాలనపై విరుచుకుపడ్డారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా అంటేనే ప్రేమ, పౌరుషానికి నిలువెత్తు నిదర్శనమని కొనియాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, తెలుగుదేశం పార్టీకి ఈ జిల్లా ప్రజలు ఎంతో గౌరవం ఇస్తారని పేర్కొన్నారు. 2019లో ప్రతికూల పరిస్థితులు ఉన్నప్పటికీ ఈ జిల్లా నుంచి నలుగురు టీడీపీ ఎమ్మెల్యేలను గెలిపించారని గుర్తు చేశారు. అంతేకాదు, 2024 ఎన్నికల్లో ఏకంగా పది స్థానాల్లో విజయాన్ని అందించిన జిల్లా ప్రజల రుణం తీర్చుకుంటామని ఆయన స్పష్టం చేశారు.'యువగళం' పాదయాత్ర సమయంలో ప్రజల కష్టాలను స్వయంగా చూశానని లోకేష్ పేర్కొన్నారు. గత ఐదేళ్ల పాలన రాష్ట్రాన్ని ఎంతగా వెనక్కి నెట్టిందో ప్రత్యక్షంగా అనుభవించానని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రాన్ని అభివృద్ధివైపు దూసుకెళ్తోందన్నారు. ప్రైవేటు సంస్థలతో కుదుర్చుకున్న ఒప్పందాల్లో భాగంగానే రాష్ట్రంలో బయో గ్యాస్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నందుకు ఎంతో గర్వంగా ఉందని లోకేష్ అన్నారు. రాబోయే ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన ఉద్ఘాటించారు.ప్రకాశం జిల్లాలో రిలయన్స్ సంస్థ ఏర్పాటు చేయనున్న ఈ కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్ ఒక కీలకమైన ముందడుగు కానుందని లోకేష్ ఆశాభావం వ్యక్తం చేశారు. బయో ఫ్యూయల్ ఉత్పత్తిలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలపడానికి ఈ ప్రాజెక్టు ఎంతో దోహదపడుతుంది. ఈ ప్రాజెక్టు కోసం రిలయన్స్ సంస్థ ఏకంగా రూ.65 వేల కోట్ల భారీ పెట్టుబడి పెట్టనుంది. ఈ నిధులతో రాష్ట్రవ్యాప్తంగా 500 సీబీజీ ప్లాంట్లను ఏర్పాటు చేయనున్నారు. దీని ద్వారా దాదాపు 2.5 లక్షల మందికి ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ఈ ప్లాంట్ల ద్వారా వ్యవసాయ వ్యర్థాలను ఉపయోగించి పర్యావరణ అనుకూలమైన హరిత విద్యుత్తును ఉత్పత్తి చేయవచ్చని పేర్కొన్నారు.

## మద్యం అమ్మకాల పై అనూహ్య నిర్ణయం

**అమరావతి:**మద్యం అమ్మకాలు.. ఆదాయం పెంచుకునేందుకు ఎక్సైజ్ అధికారులు వరుస నిర్ణయాలు తీసు కొంటున్నారు. ఇప్పటికే ఏపీలో కొత్త మద్యం పాలసీ అమలు చేస్తున్నారు. తెలంగాణలో మద్యం ధరల పెంపు పైన ప్రభుత్వం నుంచి నిర్ణయం వెలువడ లేదు. ఇదే సమయంలో బార్ల విషయం లో రెండు రాష్ట్రాల ఎక్సైజ్ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. బడ్జెట్ ప్రతిపాదనలకు అనుగుణంగా ఆదాయం సమకూర్చుకునేందుకు ఆ శాఖ కసరత్తు మొదలు పెట్టింది.తాజా నిర్ణయంతోఏపీలో ఎక్సైజ్ శాఖ తాజాగా రాష్ట్రంలో 44 బార్లకు ఈ-వేలం నిర్వహించాలని నిర్ణయించింది. ఈ మేరకు రాష్ట్రంలో లైసెన్సు ఫీజు, నాన్ రిఫండబుల్ రిజిస్ట్రేషన్ ఛార్జీలు, బిడ్ అమౌంట్ చెల్లిం చని బార్లను ఈ-వేలం ద్వారా ఔత్సాహికులకు కేటాయించేందుకు మద్యనిషేధ, అబ్కారీ శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 44 బార్లను ఈ-వేలం, ఆన్ లైన్ లాటరీ పద్ధ తిలో కేటాయిస్తారు. బార్ల లైసెన్సులు తీసుకునేందుకు ఆసక్తి గల వారు ఏప్రిల్ 1 నుంచి ఆన్లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.



ఏప్రిల్ 7తో ఈ ప్రక్రియ ముగుస్తుంది, అదే విధం గా.. అభ్యర్థులు తిరిగి చెల్లించని దరఖాస్తు రుసుమును ఏప్రిల్ 8లోగా చెల్లించాల్సి ఉంటుంది.50వేల జనాభా ఉంటే రూ.5 లక్షలు, 50వేలు- 5 లక్షల జనాభా వరకు రూ.7. 5లక్షలు, 5 లక్షలకు పైగా జనాభా ఉంటే రూ.10లక్షలుగా దరఖాస్తు రుసుములు నిర్ణయించారు. ఆన్లైన్ ప్రక్రియ ద్వారా అధిక మొత్తంలో పాడుకున్న అభ్యర్థికి ఏప్రిల్ 9న బార్ కేటాయిస్తారు. ప్రాంతాల వారీగా బార్ల వివరాలు, ఆఫ్ సెట్ ధరలు, గెజిట్ నోటిఫికేషన్ వివరాలు ఎక్సైజ్ శాఖ వెబ్ సైట్ లో అందుబాటులో ఉంచారు. ఇటు తెలంగాణలోనూ డిఫంక్ట్(నాన్ రెన్యూడ్) అయిన 40 బార్లను పునరుద్ధరించాలని నిర్ణయం తీసుకుంది. జీహెచ్ఎంసీ పరిధిలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉండటం వల్ల ఆ ప్రాంతంలో మినహా రాష్ట్రంలోని మిగిలిన చోట్ల 25 బార్ల స్థానంలో కొత్తవాటిని ఏర్పాటు చేయడానికి ఆసక్తిగల వ్యక్తుల నుంచి దరఖాస్తులు ఆహ్వానించింది.

## మెట్రో ప్రయాణికులకు గుడ్ న్యూస్..

### జర్నీ గురించి నో టెన్షన్



**హైదరాబాద్ :**హైదరాబాద్ లాంటి మహానగరాల్లో ప్రయాణికుల రాకపోకలు భారీగా ఉంటాయి. 24 గంటలు పాటు మేల్కొని ఉండే ఇలాంటి సిటీల్లో రాత్రిపూట కనీసం 12 గంటల వరకైనా ప్రయాణ సేవలు అందుబాటులో ఉండాలని చాలా మంది కోరుకుంటున్నారు. మన భాగ్యనగరంలో తక్కువ కాలంలోనే పాపులర్గా మారిన మెట్రో రైలు సర్వీసులు విషయంలోనూ అనేక మంది ప్రయాణికులు రాత్రి 12 గంటల వరకు సేవలు సేవలు అందుబాటులో ఉండాలని కోరుతున్నారు. ఎట్టకేలకు అది నెరవేరింది. ప్యాసింజర్లకు అదిరిపోయే గుడ్‌న్యూస్ చెప్పింది హైదరాబాద్ మెట్రో.కొత్త టైమింగ్స్ ఇవే..మెట్రో రైల్ సమయం పొడిగించారు. పెరుగుతున్న ప్రయాణికుల సంఖ్యను దృష్టిలో పెట్టుకొని మెట్రో రైల్ సమయాన్ని పొడిగించారు హైదరాబాద్ మెట్రో అధికారులు. మారిన టైమింగ్స్ ప్రకారం.. ఇక మీదట సోమవారం నుంచి శుక్రవారం వరకు.. ఆయా టెర్మినల్ స్టేషన్స్ నుంచి ఉదయం 6 గంటలకు మొదటి మెట్రో రైలు ప్రారంభం అవుతుంది. అప్పటి నుంచి రాత్రి 11 గంటల 45 నిమిషాల దాకా రైళ్లు రాకపోకలు సాగిస్తాయి. శనివారం నాడు ఆయా టెర్మినల్ మెట్రో స్టేషన్ నుంచి ఉదయం 6 గంటలకు తొలి మెట్రో స్టార్ట్ అవుతుంది. రాత్రి 11 గంటల వరకు రైళ్ల సేవలు అందుబాటులో ఉంటాయి. ఇక నుంచి ఆదివారం నాడు ఉదయం 7 గంటలకు ఆయా టెర్మినల్ స్టేషన్ నుంచి ఫస్ట్ మెట్రో రైలు మొదలవుతుంది. సండే కూడా రాత్రి 11 గంటల వరకే రైళ్ల రాకపోకలు ఉంటాయి.

# బీఆర్ఎస్ ఎమ్మెల్యేల అనర్హత కేసులో సుప్రీంకోర్టు సంచలనం



**న్యూఢిల్లీ :**తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేల వ్యవహారంపై సుప్రీంకోర్టు తీవ్రంగా స్పందించింది. ఈ కేసులో తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ వ్యవహరిస్తున్న తీరుపై అసహనం వ్యక్తం చేసింది. బుధవారం జరిగిన విచారణలో స్పీకర్ తరఫున వాద నలు వినిపించిన సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ, కోర్టులు స్పీకర్‌కు గడువు విధించడం సరికాదని వాదించారు. దీనికి జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం ఘాటుగా స్పందించింది. ప్రజాస్వామ్యం అపహాస్యం పాలవుతుంటే కోర్టులు చూస్తూ ఉండాలా? గతంలో కోర్టు ధిక్కరణ కేసులో స్పీకర్‌ను కోర్టుకు పిలిచామన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని ధర్మాసనం స్పష్టం చేసింది.తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ గుర్తుపై గెలిచిన పది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరడంపై బీఆర్ఎస్ నేతలు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని వారు కోరారు. అయితే ఉన్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసినా స్పీకర్ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో పిటిషనర్లు మళ్లీ సుప్రీంకోర్టును ఆశ్రయించారు.విచారణ సందర్భంగా ముకుల్ రోహత్గీ మాట్లాడుతూ స్పీకర్‌కు రాజ్యాంగం ప్రత్యేక అధికారాలు కల్పించిందని, ఆయన నిర్ణయం తీసుకున్న తర్వాతే న్యాయ సమీక్షకు అవకాశం ఉంటుందని వాదించారు. హైకోర్టు సింగిల్ బెంచ్ స్పీకర్‌కు గడువు విధించడం సరికాదని, డివిజన్ బెంచ్ తీర్పు సరైనదని ఆయన అన్నారు. ఒక రాజ్యాంగ వ్యవస్థపై మరో రాజ్యాంగ వ్యవస్థ పెత్తనం చేయకూడదని ఆయన పేర్కొన్నారు.ఈ వాదనలపై జస్టిస్ గవాయ్ తీవ్రంగా స్పందించారు. హైకోర్టు జోక్యం చేసుకోవద్దా అని ప్రశ్నించారు. రాజ్యాంగ పరిరక్షకులుగా న్యాయస్థానాలు వ్యవహరిస్తాయని, ప్రజాస్వామ్యం అపహాస్యం పాలవుతుంటే సుప్రీంకోర్టు కూడా చేతులు కట్టుకుని చూస్తుండాలా అని నిలదీశారు. నాలుగేళ్లు స్పీకర్ చర్యలు తీసుకోకపోతే కోర్టులు చూస్తూ ఉండాల్సిందేనా అని ప్రశ్నించిన జస్టిస్ గవాయ్ గతంలో కోర్టు ధిక్కరణ కేసులో స్పీకర్‌ను కోర్టుకు పిలిచామన్న విషయాన్ని గుర్తు చేశారు. సరైన సమయంలో నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌కు చెప్పలేమా? అని ఆయన ప్రశ్నించారు.అయితే ఆ ఘటన ప్రత్యేకమైనదని రోహత్గీ బదులిచ్చారు. సుప్రీంకోర్టుకు న్యాయ సమీక్ష చేసే అధికారం ఉందని, ఫిరాయింపులపై పిటిషనర్ల ఇష్టానుసారం స్పీకర్ వ్యవహరించలేరని ఆయన వాదించారు. ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసిన వారంలోనే పిటిషన్ వేశారని, కనీసం ఆలోచించే అవకాశం కూడా ఇవ్వకుండా పిటిషన్లు దాఖలు చేశారని ఆయన కోర్టుకు తెలిపారు.స్పీకర్ తన విధులు నిర్వర్తిస్తున్నారని రోహత్గీ కోర్టుకు తెలిపారు. పిటిషనర్లు 2024 మార్చి 18న ఫిర్యాదు చేయగా, స్పీకర్ 2025 జనవరి 16న 10 మంది ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ చేశారని ఆయన గుర్తు చేశారు.అసెంబ్లీ కార్యదర్శి తరఫున వాదనలు వినిపించేందుకు సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి సమయం కోరడంతో తదుపరి విచారణను గురువారానికి వాయిదా వేసింది.కాగా, గత విచారణలోనూ సుప్రీంకోర్టు స్పీకర్ తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ఫిరాయింపులను నిరోధించేందుకే రాజ్యాంగంలోని పదో షెడ్యూల్ ఉందని, నిర్ణయం తీసుకోకపోతే ఆ షెడ్యూల్‌ను అపహాస్యం చేయడమేనని వ్యాఖ్యానించింది. దీంతో ఈ కేసులో సుప్రీంకోర్టు ఎలాంటి తీర్పు వెలువరిస్తుందనేది ఆసక్తికరంగా మారింది.

# ఇదేం విడ్డూరం జీతం రూ. 15 వేలు.. ట్యాక్స్ రూ. 34 కోట్లు



**ఆగ్రా :**ఆగ్రాకు చెందిన ఒక సాధారణ పారిశుద్ధ్య కార్మికుడు ఎదుర్కొన్న ఊహించని సంఘటన ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. నెలకు కేవలం రూ. 15 వేలు సంపాదించే కరణ్ కుమార్ అనే వ్యక్తికి ఆదాయపు పన్ను శాఖ ఏకంగా రూ. 34 కోట్ల పన్ను నోటీసు జారీ చేయడం నిజంగా దిగ్భ్రాంతి కలిగిస్తోంది. తన వార్షిక ఆదాయానికి దాదాపు 22 వేల రెట్లు ఎక్కువ మొత్తంలో పన్ను చెల్లించాలంటూ వచ్చిన నోటీసు చూసి కరణ్ ఒక్కసారిగా షాక్‌కు గురయ్యాడు. వెంటనే స్పందించిన అతను.. ఇది తన పొరపాటు కాదని, ఎవరో తన పాన్ కార్డును దుర్వినియోగం చేశారని ఆందోళన వ్యక్తం చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.ఈ ఘటన ఒక్క కరణ్‌కు మాత్రమే పరిమితం కాలేదు. ఇటీవల అలీగఢ్‌లో ఒక జ్యూస్ వ్యాపారికి కూడా ఇదే తరహాలో రూ. 7.5 కోట్ల పన్ను నోటీసు అందింది. ఈ రెండు ఘటనలను పరిశీలిస్తే, ఒక సాధారణ పోలిక కనిపిస్తోంది. ఇద్దరూ కూడా ఆర్థికంగా బలహీన వర్గాలకు చెందినవారు కావడం, వారికి ఊహించని స్థాయిలో భారీ పన్ను నోటీసులు రావడం గమనార్హం. దీనిని బట్టి చూస్తే, ఎవరో కావాలనే వీరి పాన్ కార్డులను అక్రమంగా ఉపయోగించి పెద్ద మొత్తంలో ఆర్థిక లావాదేవీలు నిర్వహించి ఉండవచ్చని అనుమానించాల్సి వస్తోంది.పాన్ కార్డు అనేది ఒక ముఖ్యమైన ఆర్థిక గుర్తింపు పత్రం. దీనిని ఉపయోగించి బ్యాంక్ ఖాతాలు తెరవడం, ఆర్థిక లావాదేవీలు జరపడం వంటి పనులు చేయవచ్చు. అయితే, కొందరు మోసగాళ్లు ఇతరుల పాన్ కార్డులను సంపాదించి, వాటి ద్వారా నకిలీ లావాదేవీలు నిర్వహిస్తూ పన్ను ఎగవేతకు పాల్పడుతున్నారు. అమాయక ప్రజల పాన్ కార్డులను ఉపయోగించి పెద్ద మొత్తంలో వ్యాపారాలు చేసి, ఆపై పన్ను చెల్లించకుండా తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఫలితంగా, అసలు బాధితులు ఊహించని విధంగా పన్ను నోటీసులు అందుకొని తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.ఈ తరహా ఘటనలు అనేక ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి. ఆదాయపు పన్ను శాఖ ఇంత పెద్ద మొత్తంలో నోటీసులు జారీ చేసే ముందు కనీస విచారణ కూడా చేయడం లేదా? ఒక వ్యక్తి యొక్క ఆదాయం, అతని ఆర్థిక లావాదేవీలకు మధ్య ఇంత పెద్ద వ్యత్యాసం ఉన్నప్పటికీ, అధికారులు ఎలా గుర్తించలేకపోతున్నారు? ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే ఆదాయపు పన్ను శాఖ తమ వ్యవస్థలను మరింత మెరుగుపరచాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా, అనుమానాస్పద లావాదేవీలను గుర్తించేందుకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలి.మరోవైపు, సామాన్య ప్రజలు కూడా తమ వ్యక్తిగత వివరాల పట్ల మరింత అప్రమత్తంగా ఉండాలి. ముఖ్యంగా, పాన్ కార్డు వంటి ముఖ్యమైన పత్రాలను ఎవరికీ ఇవ్వకూడదు. ఒకవేళ ఎవరైనా అనుమానాస్పదంగా మీ వివరాలు అడిగినా లేదా మీ పాన్ కార్డును దుర్వినియోగం చేస్తున్నట్లు అనిపించినా వెంటనే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలి.కరణ్ కుమార్ , అలీగఢ్‌లోని జ్యూస్ వ్యాపారి ఎదుర్కొన్న ఈ సమస్యలు కేవలం వ్యక్తిగతమైనవి మాత్రమే కాదు. ఇది వ్యవస్థలోని లోపాలను ఎత్తి చూపుతోంది. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిది.. ఆదాయపు పన్ను శాఖది. తక్షణమే ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులైన వారిని గుర్తించి శిక్షించాలి. అంతేకాకుండా, భవిష్యత్తులో ఇలాంటి మోసాలు జరగకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలి. అప్పుడే కరణ్ కుమార్ లాంటి సామాన్య ప్రజలకు న్యాయం జరుగుతుంది.. కాకుండా ఉంటుంది.

# హెచ్-1బి లాటరీ.. అస్సలు డిమాండ్ లేదే

**అమెరికా:**అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ రావడం.. కఠినమైన వలస విధానాలు.. ఇమ్మిగ్రేషన్ పాలసీలో విదేశీయులను ఎవరినీ అనుమతించకపోవడం వంటి కారణాలతో ఈసారి హెచ్-1బి లాటరీ రిజిస్ట్రేషన్లలో తగ్గుదల కనిపించింది. ట్రంప్ కఠిన విధానాలతో కొత్తగా అమెరికాకు రావడానికి.. నైపుణ్యాలున్నా కూడా పెట్టుకోవడానికి అటు కంపెనీలు ఆసక్తి చూపించడం లేదు.. ఇటు ఉద్యోగులు అమెరికాలో పనిచేయడానికి ఆసక్తి చూపించడం లేదు. దీంతో హెచ్-1బి లాటరీ రిజిస్ట్రేషన్లలో ఊహించని ట్విస్ట్ నెలకొంది.

అమెరికాలోని యజమానులు ప్రత్యేక నైపుణ్యాలు కలిగిన విదేశీ కార్మికులను, ముఖ్యంగా సాంకేతికత, వైద్య సంరక్షణ , విద్య రంగాలలో నియమించుకోవడానికి వీలు కల్పించే హెచ్-1బి వీసా కార్యక్రమం చాలా ముఖ్యమైనది. ఇంతకుముందు వరకూ దీనికి అధిక డిమాండ్ కారణంగా ప్రతి సంవత్సరం యునైటెడ్ స్టేట్స్ సిటిజెన్‌షిప్ అండ్ ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్ దరఖాస్తుదారులను ఎంపిక చేయడానికి లాటరీని నిర్వహిస్తుంది.2026 ఆర్థిక సంవత్సరం కోసం హెచ్-1బి రిజిస్ట్రేషన్లు స్వల్పంగా తగ్గి 442,000కు చేరుకున్నాయి, ఇది 2024 ఆర్థిక సంవత్సరంతో సమానంగా ఉంది. అయితే గత కొన్నేళ్లుగా చెల్లుబాటు అయ్యే రిజిస్ట్రేషన్ల సంఖ్య గణనీయంగా తగ్గింది. 2024లో 758,994గా ఉన్న ఈ సంఖ్య 2025లో 470,342కు పడిపోయింది. ఇది 38.6% తగ్గుదల కావడం గమనార్హం..

ఇప్పుడు లబ్ధిదారుల-ఆధారిత వ్యవస్థను ఉపయోగిస్తోంది. ప్రతి దరఖాస్తుదారుడు లాటరీలో ఒక్కసారి మాత్రమే పాల్గొనేలా చూస్తోంది. తద్వారా ప్రక్రియ మరింత న్యాయంగా జరుగుతోంది. ఈ మార్పు ఎంపిక రేటును 30% నుండి 40%కి పెంచింది.



మరో ముఖ్యమైన మార్పు ఏమిటంటే.. హెచ్-1బి రిజిస్ట్రేషన్ రుసుములో భారీ పెరుగుదల... పరిపాలనా ఖర్చులను భరించడానికి.. అనవసరమైన దరఖాస్తులను తొలగించడానికి10 నుండి 215కి రుసుమును పెంచారు. ఎంపిక చేయబడిన అభ్యర్థులను కలిగి ఉన్న యజమానులు ఏప్రిల్ 1, 2025 నుండి ప్రారంభించి 90 రోజుల వ్యవధిలో పిటిషన్‌లను దాఖలు చేయాలి.

హెచ్-1బి పిటిషన్ల తిరస్కరణ రేట్లు సంవత్సరాలుగా మారుతూ వచ్చాయి. 2018లో కఠినమైన ఇమ్మిగ్రేషన్ విధానాల కారణంగా తిరస్కరణలు బాగా పెరిగాయి. అయితే 2024 నాటికి ముఖ్యంగా అనుభవజ్ఞులైన న్యాయ బృందాలను కలిగి ఉన్న పెద్ద కంపెనీలకు తిరస్కరణ రేట్లు గణనీయంగా తగ్గాయి.సాంకేతిక , శాస్త్ర రంగాలతో పాటు విద్య , వైద్య సంరక్షణ రంగాలు హెచ్-1బి ఆమోదాలలో ఆధిపత్యం చెలాయిస్తున్నాయి. నైపుణ్యం కలిగిన నిపుణులను నియమించడంలో ఈ వీసా యొక్క ప్రాముఖ్యతను ఇది తెలియజేస్తుంది.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI, MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail medaktoday89@gmail.com-cll, 9948265095-9494117870..Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO, TELTEL 2023 ,88524, medaktoday89@gmail.com 9948265095..